


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

గురువారం | 12 జూన్ 2025

పేజీలు 8


## రాజంపేట తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్‌డి సూర్య బ్యూరో




**రాజంపేట, మేజర్ న్యూస్:**

డిప్యూటీ తాహసిల్దార్ నుండి తాహసిల్దారుగా పదోన్నతి పొందిన రాజంపేట తాహసిల్దార్ పీర్ మున్నిని అన్నమయ్య జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఇంచార్జ్ రామ సుబ్బారెడ్డి, రూరల్ రిపోర్టర్ నామ నరసింహ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజంపేట ప్రజలకు రెవిన్యూ శాఖ పరంగా మెరుగైన సేవలు అందించాలని అందుకోసం అధికారులకు మద్దతుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ పీర్ మున్ని మాట్లాడుతూ అందరి సహకారంతో రాజంపేటలో ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని, అందుకు ప్రతి ఒక్కరు మద్దతు అందించాలని ఆమె కోరారు.



## అధికారుల నిర్లక్ష్యంతో ఆగని బాల్యవివాహాలు

### స్వార్థంతో చిద్రం అవుతున్న చిన్నారులు

**బాలవిహాల పేరుతో జేబులు నింపుకుంటున్న అధికారులు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని బాల్యవివాహాలు అరికట్టాలని ఎన్నో బాలల హక్కుల చట్టాలు తీసుకువచ్చినా అన్నమయ్య జిల్లా ఐసిడిఎస్‌అధికారులు, పోలీసులు ఈచట్టాలను తమ స్వార్థానికి ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడంతో బాల్య వివాహాలను అడ్డుకునే వ్యవస్థను నిర్వీరం చేస్తున్నారు. కేవలం కొందరు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ బాల్య వివాహలు చేసే వారి వద్ద మామూలు తీసుకొని ఉన్నతాధికారులను మభ్యపెడుతూ బాగానే సంపాదిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను తమ వసూళ్ల కార్యక్రమం గా మార్చుకున్నందుకు బాధపడాలో లేక చిన్నారుల భవిష్యత్తును చిదిమేసి పబ్బం గడుపుతున్న అధికారులను చూసి తలవంచుకోవాలో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో అనధికారికంగా కొన్ని వందల బాల్యవివాహాలు జరుగుతున్న పట్టించుకోకుండా వ్యవహరించడం, ఒకవేళ ఐసిడిఎస్ అధికారులకు తెలిసిన వివాహాలు జరిగే సమయానికి అక్కడికి వెళ్లి బాల్య వివాహాలు ఆపినట్టు ఆపి వారు ఇచ్చిన అంతా కొంత సొమ్ము తీసుకొని వెన్ను తిరిగి వస్తున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. ఎవరైనా బాల్య వివాహాలు అరికట్టాలని సమాచారం ఇచ్చిన వారిపై ఆ గ్రామస్తులకు సమాచారం అందించి ఫిర్యాదు చేసిన వారికి గొడవలు పెట్టి అధికారులు పబ్బం గడుపుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా కూడా తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. విధి లేని పరిస్థితుల్లో బాల్యవివాహాలు పట్టుబడిన కొంతమంది రాజకీయ నాయకులు ఆ బాల బాలికలను ఆధార్ కార్డులను మార్ఫింగ్ చేసి పుట్టిన తేదీలను మార్చి వివాహాలు చేస్తుండడంతో అధికారులు కూడా చూసిచూన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల రామాపురం మండలంలో రెండు బాల్య వివాహాలు జరగగా అర్ధరాత్రి 12 మిగతా 2లో



## రాజంపేట ప్రజల సౌకర్యమే మాకు ముఖ్యం

- సంపర్క్ క్రాంతి రైలు రాజంపేటలో నిలుపుదల హర్షణీయం
- ప్రజలకు మరింత రవాణా సౌకర్యం అందుబాటులో కి వచ్చింది
- మంత్రి మండిపల్లి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభం
- ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొండి
- రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

2లో

## రాజంపేటలో ఏ.పి.సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్ ఏర్పాటు

**-స్టాపింగ్ ఏర్పాటు చేయడం స్థానిక ప్రజలకు పెద్ద ఊరట**

**-జెండా ఊపి రైలును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**-పాల్గొన్న రాజంపేట టీడీపీ అధ్యక్షులు జగన్మోహన్ రాజు, కూటమి నాయకులు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** తిరుపతి నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు వెళ్లే 12707 ఏ.పి. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు రాజంపేట రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ ఏర్పాటు చేయడం స్థానిక ప్రజలకు పెద్ద ఊరటని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజంపేట రైల్వే స్టేషన్లో ఏ.పి. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్ రైలును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మిగతా 2లో



# జిల్లా అభివృద్ధి పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదా...?

**- అభివృద్ధికి ఆమడ దూరంలో అన్నమయ్య జిల్లా**

**- ఈనెల 23న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన : సిపిఐ**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఐ ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం కరపత్రాలను సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబ,నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పాటై నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న అన్నమయ్య జిల్లా అభివృద్ధికి నోచుకున్న పాపాన పోలేదన్నారు.ప్రాజెక్టుల విషయంలో కానీ,పరిశ్రమలు,వ్యవసాయం,ఉపాధి పనులు,విద్యా,వైద్యం అన్నిట్లో కూడా అవకాశాలు ఉన్నంత మేరకు కూడా జిల్లా అభివృద్ధి కాలేదన్నారు.దశాబ్దాలకు గడుస్తున్న హంద్రీనీవా కాలువ పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని,గాలేరు నగరి కాల్వపనులు ప్రారంభం కాలేదని,తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించలేదని,వెలుగల్లు,జరికోన ప్రాజెక్టుల కుడి ఎడమ కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలని,కడప నుండి మదనపల్లి మీదుగా బెంగళూరు రైల్వేలైను పనులు ప్రారంభించాలని,మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తిచేయాలని,మదనపల్లి ప్రాంతంలో టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,మదనపల్లి నుండి రామసముద్రంకి,ఇటు నిమ్మనపల్లికి డబుల్ రోడ్డును ప్రారంభించాలని,ఈ జిల్లాలో నెలకొన్న సమస్యలపైన సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 23వ తేదీన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరుమల,దేవా, మస్తాన్,ముబారక్,చలపతి నాయుడు ఇంద్రాణి,జానకమ్మ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల షెడ్యూల్ విడుదల చేసిన హెల్పింగ్ మైండ్స్

**- రక్తదాన శిబిరాలు,ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలకు శ్రీకారం**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలతోపాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు.జూన్ 12న మదనపల్లిలో సాల్ట్ ఆర్ట్,జూన్ 13న మదనపల్లి బెంగళూరు బస్టాండులో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత రక్తవర్గీకరణ,జూన్ 14న గుర్రంకొండలో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత రక్త వర్గీకరణ,జూన్ 15న ములకలచెరువులో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు షెడ్యూల్ నేడు విడుదల చేశారు.రక్తనిధి కేంద్రాల్లో రక్తం కొరత లేకుండా ఆరోగ్యవంతులైన యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ తమ బ్లడ్ గ్రూప్స్ కూడా తెలుసుకొని ఉండటం వల్ల అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి వీలుగా ఉంటుందని గత 12 ఏళ్ల నుండి వేలాదిమందిచే రక్తదానం చేపించినటువంటి హెల్పింగ్ మైండ్స్ సంస్థ 2025 సంవత్సరం గోల్డెన్ అర్స్ థీంతో పలు సేవాకార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు.

# షెకేల్ బంగ్లా వద్ద సిసి రోడ్డు ప్రారంభం

**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండెం మండలంలోని షెకేల్ బంగ్లా వద్ద లి16 లక్షల రూపాయలలి నిర్మాణ వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ ఘనంగా ప్రారంభించారు.ఈ నిర్మాణం కాంట్రాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నాణ్యతతో, వేగంగా పూర్తికావడం విశేషం. ఈ రహదారి ద్వారా స్థానికులకు రాకపోకలలో ఏర్పడే ఇబ్బందులు తగ్గుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, అధికారులుతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి పోషణ్ - డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఉత్తమ రకం బియ్యం పంపిణీ

**-క్యూఆర్ కోడ్ మరియు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా బియ్యం దారి మళ్లింపులకు ఆస్కారం ఉండదు**

**-జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**



**రాయచోటి, మేజర్ న్యూస్:**ప్రధానమంత్రి పోషణ్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఉత్తమ రకం పంపిణీ జరగనుందని క్యూఆర్ కోడ్ మరియు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా బియ్యం దారి మళ్లింపులకు ఆస్కారం ఉండదని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి పోషణ్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో పాఠశాలలకు మరియు హాస్టళ్లకు అందజేయబోయే ఉత్తమ రకం బియ్యం పంపిణీ పై జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.... జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ 2009 పాఠశాలలకు మరియు 171 ప్రభుత్వ హాస్టళ్లకు ప్రధానమంత్రి పోషణ్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఉత్తమ రకం బియ్యం పంపిణీ జరగనుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు మరియు సంక్షేమ హాస్టళ్లకు ఇప్పటికే 19000 25 కేజీల రైస్ బ్యాగులు అందజేయ బడ్డాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందించే రైస్ బ్యాగులకు క్యూఆర్ కోడ్ ఉంటుందని ఈ క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే ఆ బియ్యం బ్యాగ్ ఏ రైతు నుండి కొనబడిందని ఏ మిల్లింగ్ యూనిట్ ద్వారా అందజేయబడిందని తెలుసుకోవచ్చన్నారు. బియ్యం నాణ్యత సరిగా లేకుంటే క్యూఆర్ కోడ్ ద్వారా అది ఎక్కడ నుండి ప్రారంభమైందో తెలుసుకొని నాణ్యతను సరి చేయవచ్చని పేర్కొన్నారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో ఏర్పాటు చేసిన రైస్ బ్యాగ్ కు ఉన్న యువర్ కోడును స్కాన్ చేసి డెమో పాత్రికేయులకు చూపించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం, విద్యాశాఖ ప్రతినిధి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట ప్రజల సౌకర్యమే మాకు ముఖ్యం





**(మొదటి పేజీ తరువాయి) రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట ప్రజల సౌకర్యమే మాకు ముఖ్యమని,అందుకోసం నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తామని రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.బుధవారం రాజంపేట రైల్వే స్టేషన్లో రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా తిరుపతి న్యూఢిల్లీ మధ్య నడిచే సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రైలు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేట ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు కూటమి నాయకుల సహకారం తో న్యూ ఢిల్లీ కి వెళ్ళే ప్రయాణికులు కోసం రాజంపేట లో సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రైలు రాజంపేటలో నిలుపుదల చేసేలా చేయడం చాలా ఆనందంగా ఉందని, అలాగే ఈ అవకాశానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, రాజంపేట ప్రజలకు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు.




# రాజంపేటలో ఏ.పి.సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ స్టాపింగ్ ఏర్పాటు





**(మొదటి పేజీ తరువాయి)**రాజంపేట టీడీపీ అధ్యక్షులు జగన్మోహన్ రాజు జెండా ఊపి రైలును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ “రాజంపేట ప్రజల కోరిక మేరకు ఈ స్టాప్ను సాధించగలిగామని ఇది తిరుపతి, కడప, రాజంపేట ప్రాంతాల ప్రయాణికులకు రవాణా సౌకర్యం మెరుగుపరచడంలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో ఆగని బాల్యవివాహాలు

**(మొదటి పేజీ తరువాయి)**గంటలకు సమయంలో రామాపురం పోలీసులు వచ్చి బాల్యవివాహాలు జరపకూడదని చెప్పినట్టు చెప్పి ఒక రాజకీయ పార్టీ నాయకుల దగ్గర కొంత సొమ్ము తీసుకుని దగ్గరుండి వివాహం జరిపించినట్లు సమాచారం. దీంతో అతి చిన్న వయసులోనే బాల్యవివాహాలు జరగడంతో చాలామంది ఆడబిడ్డలు చనిపోవడం, తీవ్ర అవస్థలు పడడం జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ బాల్య వివాహాల పైన ప్రత్యేక చొరవ తీసుకొని లంచ గొండు అధికారుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి బాల్యవివాహాలను అరికట్టాలని పలువురు వాపోతున్నారు.

# పీలేరు పంచాయతీ కార్యదర్శి గురుమోహన్ బదిలీ



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పట్టణ పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ ను తంబళ్లపల్లె నియోజకవర్గం కురుబలకోటకు బదిలీ చేశారు. ప్రస్తుతం పీలేరు పంచాయతీ కార్యదర్శిగా ఎవరిని నియమించలేదు.

# వేరుశనగ సబ్సిడీ విత్తనపు కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు





**వీరబల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండలం లో వేరుశనగ సబ్సిడీ విత్తనపు కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు ఎం. భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. మండలంలోని గుర్రప్ప గారి పల్లి గ్రామపంచాయతీ కురవపల్లిలోని రైతు భరోసా కేంద్రం వద్ద సబ్సిడీ వేరుశనగ విత్తనపు కాయలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం అనేక విధాలుగా ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ,పనిముట్లు, ఎరువులతో పాటు విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. మండలానికి ఇప్పటివరకు 320 క్వింటాళ్లు విత్తనపు కాయలు మంజూరు అయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో డ్రిప్ ,స్ప్రింకర్లు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే డ్రిప్ , స్ప్రింకర్లు ను సబ్సిడీపై అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి స్వాతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరామృత నాయుడు, రామకృష్ణంరాజు, బాలరాజు, నాగప్ప నాయుడు, సీతారాం రెడ్డి, రెడ్డప్ప నాయుడు, , బీసీ నాయకులు గంగయ్య, వెంకటరామరాజు, భాస్కరాజు, సుధాకర్, ప్రసాద్ రాజు, మహేష్ లతోపాటు గ్రామ వ్యవసాయ శాఖ అధికారి స్వప్న,వెంకటరమణ, కృష్ణ, మధు, రమణ ,రెడ్డి శీను, పెద్దన్న పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీపై దాడి



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు బుధవారం విధినిర్వహణలో ఉన్న సెక్యూరిటీ తుమ్మల ధరణి కుమార్‌పై దాడిచేసిన నాగిరెడ్డి కాలనీలో ఉన్న టిడిపి నాయకుడుమహేష్ పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని సెక్యూరిటీ గార్డ్స్ మరియు శానిటేషన్ వర్కర్స్ డిమాండ్ చేశారు. వీరు నేడు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న తుమ్మల ధరణి కుమార్ ను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హాస్పిటల్ ఆవరణంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న కారును తీవ్వాలని సెక్యూరిటీ ధరణి కుమార్ మహేష్ అనే వ్యక్తిని అడిగినందుకు దాడి చేసి తీవ్ర పరుష పదజాలంతో కులం పేరుతో దూషించడం చాలా బాధాకరమైన విషయమని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అదేవిధంగా హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి హాస్పిటల్ నందు విధులు నిర్వహించే క్రింది స్థాయి సిబ్బందికి రక్షణ కల్పించాలని లేనిపక్షంలో మేమందరం హాస్పటల్ నందు విధులు నిర్వహించలేమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ వెంకటరమణ, ఖదీర్, గణేష్ రెడ్డి, అమ్మాజీ ,నిరూప లక్ష్మీ కుమారి, శిరీష, శానిటేషన్ వర్కర్స్ నాగరాణి, వరలక్ష్మి ,స్వామినాథం తదితరులు పాల్గొన్నారు.

# నందలూరు నూతన తహసిల్దార్‌గా అమరేశ్వరి



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నూతన తహసిల్దార్‌గా జి. అమరేశ్వరి బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఈమె గతం లో కడప జిల్లా మైదుకూరు మండలం నందు డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేశారు. పదోన్నతిపై నందలూరు మండలం నకు తహసిల్దార్‌గా రావడం జరిగింది. ఇక్కడ పని చేసిన పూర్వపు తహసిల్దార్ పుల్లారెడ్డి నీ పుల్లంపేట మండల తహసీల్దార్‌గా బదిలీ చేయడం జరిగింది.

# శివాజీ నగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించండి

## -ఆరు నెలలుగా వాటర్‌పంప్ లైన్‌లీకేజీను పట్టించుకోని అధికారులు



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం బాల్రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శివాజీ నగర్ యానాదులు కాలనీలో ఆరు నెలలుగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి పైపులైన్ పలిగిపోయి ఎంత దారుణంగా ఉందో చూడండి అంటూ తెలియజేస్తున్న గత ఆరు నెలల కాలంగా గడుస్తున్నా, పైప్ లైన్ పగిలిపోయి నీరు వృధాగా పోతూ వారిక విధి లేక కుళ్ళిపోయిన నీళు




ల పైపు లైన్ ద్వారా అవే తాగుతూ చాలా విష జ్వరాలకి జలుబుకి జబ్బులకు కారణం అవుతాయని బాధలు పడుతున్నారని ఆయన తెలియజేశారు. సంబంధించిన అధికారులకు తెలియజేసిన పట్టించుకున్న పాపాన పోలేదని వారు తెలిపారు .ఎంపీడీవో మీరైనా స్పందించి మా గ్రామానికి తగునీటి సమస్య పరిష్కరించగలరని ఆశిస్తున్నాము, లేని పక్షంలో ఎంపిడిఓ ఆఫీస్ దగ్గర ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయడానికి నిర్ణయించుకున్నామని జయరామయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం రమణ నరసింహులు గంగమ్మ పెట్లూరి సుహాసిని రుచిత బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కలకడలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయం

## - శ్రీ విద్యారణ్య గురుకులం నూతన పాఠశాల ప్రారంభం

**కలకడ,మేజర్ న్యూస్:** కలకడ మండలం బాట వారి పల్లి లో కలకడ చుట్టుపక్కల గ్రామాలకు చెందినటువంటి పిల్లలకు నూతన విద్యా బోధన విధానాలను కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయంగా శ్రీ విద్యారణ్య గురుకులం పాఠశాలను ప్రారంభించడం జరిగింది. అని పాఠశాల కరస్పాండెంట్ వీరం నాయుడు తెలిపారు. విలువలతో కూడిన విద్యను,ఉన్నతమైన క్రమశిక్షణలకు, ఉజ్వల భవిష్యత్తుకు,ఐఐటి,ఒలంపియాడ్, సీబీఎస్ఈ,కరికులముతో శ్రీ విద్యారణ్య గురుకులం ను ప్రారంభిస్తున్నాము. మీరు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అన్ని హంగులు కలిగి సాధారణ ఫీజులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించగలిగిన మరియు సువిశాల ప్రాంగణంలో విశాలమైన భవిష్యత్తుకు భద్రంగా హుందాగా చేయగలిగే ఈ పోటీ ప్రపంచంలో మీ పిల్లలు భవిష్యత్తును ప్రథమ స్థానంలో ఉంచేందుకు





ఇప్పుడు మన కలకడలో ఈ పాఠశాలను ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. పిల్లల యొక్క ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతూ ఈ యొక్క పాఠశాలలో మీ యొక్క పిల్లలను చేర్చుటకు అడ్మిషన్లు ప్రారంభమైనవి వివరాలకు ఫోన్ నెంబర్:8309318393, 8309318862 కు సంప్రదించగలరు.

# యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక సబ్ స్టేషన్ లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 11వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కనుపర్తి కిరణ్ కుమార్ ,ఉపాధ్యక్షులు పుల్లయ్య పిలుపునిచ్చారు స్థానిక కోడూరు సబ్ స్టేషన్ లో పోస్టర్లు విడుదల చేశారు. ఈనెల 14 ,15 తేదీల్లో గుంటూరులో ఈ సభలు జరుగుతాయన్నారు, కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహాసభల్లో విద్యుత్ ప్రైవేట్ ప్రైవేటీకరణ పెరుగుతున్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలు డిఎ బకాయిలు కారుణ్య నియామకాలు ఈపీఎఫ్ ,జిపిఎఫ్ మెడికల్ పాలసీ జే ఎల్ ఎం 2 లా సమస్యలు కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరేషన్ వంటి సమస్యలపై చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా యు ఈ ఈ యు కార్యదర్శి సుబ్రహ్మణ్యం, నాయకులు రమేష్ కుమార్, ఈశ్వరరావు, కృష్ణారెడ్డి, మనీ, రమణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి సూర్య యోజన పథకం పై అవగాహన సదస్సులు

**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేట డివిజన్ విద్యుత్ శాఖ ఈ ఈ ఎన్ రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 12.06.2025 వ తేదీన ప్రధానమంత్రి సూర్య గారు యోజన పథకం పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్నది. అనగా రేపు గురువారం నాడు రాజంపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం పక్కన ఉన్న ఎస్.ఆర్. కళ్యాణమండపం నందు ఉదయం 10:30 కు ఈ సదస్సు ప్రారంభమగును మరియు మధ్యాహ్నం మూడు గంటలకు నందలూరు అరవపల్లి లోని ఆర్ ఎస్ రోడ్డులో ఆర్ %ఠ% బి బంగ్లా పక్కన ఈ సదస్సులు నిర్వహించబడును ఇందులో విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని సోలార్ విద్యుత్ పై ఉన్న సందేహాలను తీర్చేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ వారు మరియు నెట్ క్యాంప్ సోలార్ వారు పాల్గొంటున్నారని విద్యుత్ శాఖ ఈ ఈ గారు తెలిపినారు.



# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో గురువారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి అధికారులతో కలిసి లబ్ధిదారులు ఏర్పాటు చేసిన శిలాఫలకాల వద్ద పూజలు నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వంలో నిజమైన అభివృద్ధి ఏమిటో ఇప్పుడు ప్రత్యక్షంగా మీరు చూస్తున్నారని నియోజ కవర్గంలోని 6 మండలాలలో ఎక్కడ అభివృద్ధి లేదో ఎక్కడ ఏమి అవసరం ఉందో గుర్తించి ఆయా గ్రామాలలో ప్రజ లకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి వాటికి ఆమోదం వచ్చే విధంగా నిరంతరం నేను పర్యవేక్షిస్తున్నానని గ్రామాలలో ఎక్కడ అభివృద్ధి జరగలేదో ,ఎక్కడ రోడ్ల అవసరాలు ఎక్కడా మురుగునీటి కాలువలు అవసరాలు ఉన్నాయో వాటిని మన కూటమి నాయకులు ప్రజలు ఎప్పుడైనా తన దృష్టికి తేవచ్చునని వాటిని నేను పరిష్కరించుటలో మీ సేవకునిగా ఎల్లప్పుడూ ముందుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం కూడా జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో నాయకులు దోచిపెట్టుకున్నారని దానికి బదులుగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే రాష్ట్ర అభివృద్ధి అంటే ఏంటో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం నిలిపిందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా ములకలచెరువు మండలంలో మొత్తం 59 రోడ్లు ఒక కోటి యనభై తొమ్మిది లక్షలు తో(1,89,00,000) నిర్మించిన సీసీ రోడ్లను ములకలచెరువు ప్రభుత్వ హాస్పిటల్ వద్ద నిర్మించిన సిసి రోడ్డును మరియు వినాయకనగర్ కాలనీ మరియు కనుకొండ ఆలయ రోడ్డు తొంబై లక్షలతో (90,00,000) సిసి రోడ్డును మరియు సోంపాల్యం చెన్నకేశవ స్వామి దేవాలయం రోడ్డు అరవై లక్షలతో (60,00,000)మరియు వేపూరికోట గ్రామం రెడ్డివారిపల్లి 15.30 లక్షల వ్యయంతో నిర్మించిన 6 సిసి రోడ్లను 2.30 లక్షల వ్యయంతో నిర్మించిన గోకులం షెడ్డును,పర్తికోట పంచాయతీలో సుమారు 64.60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మితమయ్యే సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచా యతీరాజ్ డిఇ మునిరాజు,ఎంపీడీవోహరి నారాయణ, ఎంజిఎన్ ఆర్జిఎస్ ఏపీవో నారాయణ స్వామి, పంచా యతీరాజ్ ఏఈ ప్రశాంత్, అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

**రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ :** ములకలచెరువు మండలం పెద్దపాలెం సచివాలయం మరియు కురబలకోట ఎంపీడీఓ ఆఫీస్ వద్ద దాసరిపల్లి జయచంద్రరెడ్డి రైతులకు వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయచంద్రరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సోదరులకు అన్నివిదాలుగా సహకరిస్తుందని వారు అభివృద్ధి అయ్యే విధంగానే కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని ప్రభుత్వం గట్టిగా నమ్ముతుందని,అదే దిశగా రైతులకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లీలాకుమారి, పాటు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుటమీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మీడియాపై దాడులు

– రాష్ట్రంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేదు – వైయస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్

**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** కుటమీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మీడియాపై దాడులు చేస్తారా అనివైయస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకం మితిమీరి పోతున్నది మహిళ చిన్నపిల్లల మానప్రాణాలు తీస్తున్న నిద్ర వ్యవస్థలో చంద్ర ́బాబు ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు డైవర్స్ పాలిటిక్స్ చేస్తు న్నారన్నారు. జూన్ 12 అమ్మ కు వందనం ఇవ్వలేరన్నారు. సాక్షి ఒక్కటే ప్రభు త్వం ను ప్రశ్నిస్తుందని ఇది తెలుసుకోలేనంత అమా యకంగా ప్రజలు లేరన్నారు. ఇలా ఎంతకాలం డైవర్షన్ చేసి ప్రజలను తప్పు దోవ పట్టిస్తారు చంద్రబాబు అని ప్రశ్నించారు. మీరు చేస్తున్న పరిపాలన రావణ కాష్టం కన్నా గోరంగా ఉన్నది ప్రపంచ దేశంలో ఏ రాష్ట్రము ఇన్ని ఘోరాలు చూసి ఉండదు ఆడబిడ్డల చిన్నపిల్లలు అని తేడాలేకుండా మానప్రాణాలు తీస్తున్నరన్నారు. ఒక మహిళ హెూం మినిస్టర్ గా ఉండి ఆంధ్ర రాష్ట్రానికి ఏమటుకు మహిళలకు రక్షణ



కల్పిస్తున్నది చంద్రబాబు ను ప్రశ్నించారు. తగిన సమయంలో మీకు తప్పకుండా బుద్ధి చెబుతారు. ఇకనైనా రాష్ట్రంలో మహిళలపై దాడులను అరికట్టి చిన్న పిల్లలను మానప్రాణాల తీస్తున్న వారిని కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించి మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు గువ్వల బుచ్చిబాబు హజ్రత్ ఖాదరవల్లి పాల్గొన్నారు

## నేడు జేసీఆర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

మండల అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి



**తంబళ్లపల్లె జూన్ 11 మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలకేంద్రంలో గురువారం ఏడాది కూటమి ప్రభుత్వ పాలన విజయోత్సవ ర్యాలీ కార్యక్ర మానికి తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు లు హాజరవుతారని కార్యక్రమానికి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ ఘాట్లో కేక్ కటింగ్తో పాటు తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పై జేసీఆర్ సందేశం ఉంటుందని టిడిపి మండల కన్వీనర్ రెడ్డప్పరెడ్డి తెలిపారు.

# అభివృద్ధిలో భారత ముఖచిత్రాన్ని మార్చిన ప్రధాని నరేంద్ర మోదీ

– వికసిత భారత్ – 2047 సాధనే లక్ష్యంగా అడుగులు – 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్** : 11 ఏళ్ల పాలనా కాలంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన,పేదల సంక్షేమం,మౌలిక సదుపాయాల కల్పనతో ప్రపంచానికి భారత సామర్థ్యం చాటడం జరిగిందని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ మరియు బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ ప్రకటించారు. బుధవారం స్థానిక బిజెపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ భారత ప్రజలు మూడుసార్లు వరుసగా ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీపై అచెంచల విశ్వాసాన్ని చూపి గెలిపించాలని తెలిపారు. అంత్యోదయ స్ఫూర్తితో సామాజిక,ఆర్థిక,పారిశ్రామిక అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తిచేసి ఆత్మ నిర్భర వికసిత్ భారత్ 2047 వైపు దేశం పయస్తోందన్నారు. పహాల్గాం ఉగ్రదాడుల తర్వాత ప్రపంచానికి భారత్ సామర్థ్యం చాటామని వివరించారు. మోదీ 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పుడు 11వ స్థానంలో ఉన్న భారత్ నేడు నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వ్యవస్థగా రూపుదాల్చిందన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవిం చనున్నదని,దేశంలోని అన్నివర్గాల ప్రజల ఉపాధి, అభివృద్ధితోనే ఇది సాధ్యమన్నారు. ప్రపంచంలోనే 49 శాతం వాటాతో డిజిటల్ లావాదేవీలు జరుగుతున్న దేశంగా భారత్ రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 1.2 లక్షల ఇండ్లు మంజూరు అయితే వాటిలో 97వేల ఇండ్లు నిర్మాణం మొదలుకాగా,47 వేలకుపైగా పూర్తి కావడం జరిగిందని వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా వ్యక్తిగత సమూహ మరుగుదొడ్ల నిర్మాణం డోర్ టు డోర్ చెత్త సేకరణ,వేస్ట్ ప్రాసెసింగ్,అమృత్ 1, 2.0 ల్లో అన్నమయ్య జిల్లాలో గల అన్ని మున్సిపాలిటీలలో వివిధ కార్యక్రమాలు నడుస్తున్నాయని వెల్లడించారు. అదే క్రమంలో భారత్ మాల ఫేస్ టు క్రింద మదనపల్లె – పీలేరు,పీలేరు – చెర్లోపల్లి వరకు ఎన్.హెచ్ 71 నాలుగు లైన్లు విస్తరణ, అమృత్ పథకంలో మదనపల్లిలో నీటి కనెక్షన్లు,పార్కుల అభివృద్ధి చేయడం జరిగింది. అలాగే జిల్లా వ్యవసాయ ఉద్యానవన పరిశ్రమల అధికారులతో



టమోటారైతులసమస్యలకుపరిష్కారమార్గాలకు ప్రణాళిక ́లు చేయడంపైన సమీక్ష నిర్వహిం చారు. ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికసిత్ భారత లక్ష్యం ముఖ్యమంత్రి చంద్రబాబు అకాంక్ష స్వర్ణాంధ్ర సాధన దిశగా ప్రణాళికలు జరుగుతూ రాష్ట్ర దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ వికసిత అన్నమయ్యజిల్లాపాత్రప్రాముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్,స్టేట్ కమిటీ మెంబర్ జిల్లా ఇన్చార్జ్ చంద్రమౌళి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, కిసాన్మోర్చారాయలసీమజోన్ఇంచార్జ్ కిరణ్ కుమార్, భువనేశ్వరి సత్య,పిల్లస్వామి నాయక్,కిరణ్ కుమార్, నాగరాజ,బాలజ్యోతి,జెకే వర్మ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

## సిమెంట్ రోడ్డు డ్రైనేజ్ కాలువ పనులను ప్రారంభించిన మంత్రి



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సిమెంటు రోడ్లు, తాగునీటి వసతి,డ్రైనేజ్ కాలువలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారాయణరెడ్డిగారి పల్లె పంచాయతీలోనిఎర్రగుంట్లలో 15 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును మంత్రి ప్రారంభించారు. సిమెంట్ రోడ్డు పనులు నాణ్యత గా చేశారని కాంట్రాక్టర్ మల్లికార్జున నాయుడుని మంత్రి అభినందించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూరాయచోటి నియోజకవర్గం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీకాలువలు, మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు.రాబోయే రోజులలో నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. అలాగే హిందూ ముస్లింల స్మశాన వాటిక లకు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు మంజూరు చేస్తామన్నారు. అలాగే గ్రామంలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు కూడా వెంటనే ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర పంచాయతీ కార్యదర్శి రవీంద్ర టిడిపి నాయకులు నూరు ఎకరాల రంగారెడ్డి, సహదేవ రెడ్డి,బాలినేని మల్లికార్జున నాయుడు , వంగిమళ్ల శివ ప్రసాద్ రెడ్డి మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి,గొల్ల వెంకటేష్ నాయుడు,కందిశెట్టి కృష్ణయ్య నా యుడు,పలువురు టిడిపి నాయకులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి పరిష్కారానికి కోటి 30 లక్షలు మంజూరు

## ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ చంద్రశేఖర్ రెడ్డి



**తంబళ్లపల్లె , మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంజూరు చేసిన జలజీవన్ మిషన్ పనులు పరుగులు పెట్టిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని గోపి దిన్నె పంచాయతీలో ఏఈ వినోద్ కుమార్ తో కలిసి పర్యటించారు.గత వేసవిలో ఏర్పడిన తాగునీటి సమస్యల పరిష్కారానికి తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సూచనలతో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తాగునీటి సమస్య లు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన మండలంలోని 21 పంచాయతీలలో ప్రాధాన్యత క్రమంలో 26 గ్రామాలకు తాగునీటి పరిష్కారానికి జల జీవన్ మిషన్ ద్వారా కోటి 30 లక్షలు మంజూరు కాగా అందులో 20 గ్రామాలలో శరవేగంగా పనులు పూర్తి కావడంతో తాగునీటి సమస్యలు కొలిక్కి వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గోపి దిన్నె పంచాయతీలో టిడిపి నాయకుడు దేరంగుల చంద్ర పూర్తిచేసిన తాగునీటి పైప్ లైన్ పనులతో బాటు ఇంటింటికి ఏర్పాటు చేసిన నీటి కుళాయిల ఏర్పాటు ను పరిశీలించి సంతృప్తి చెంది అభినందించారు. ఇదే స్ఫూర్తితో నాణ్యత లోపం లేకుండా జలజీవన్ మిషన్ పనులు చేపట్టాలని ఏఈ వినోద్ కుమార్ కు డి ఈ సూచించారు.ఆయన వెంట గోపి దిన్ని మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మీసాల భాస్కర్ నాయుడు, అధికార పార్టీ నాయకులు, బోర్ మెకానిక్ మాధవరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# దిన్నెమీదపల్లెలో శాశ్వత నీటి సమస్య పరిష్కారం

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం చిన్నమండ మండలం, కొత్తపల్లి గ్రామం దిన్నె మీద పల్లెలో గతంలో వేసిన బోరుకు నూతన మోటార్ బిగించి గ్రామానికి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దిన్నెమీదపల్లె గ్రామ ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరిం చేందుకు తగు చర్యలు చెప్పడం జరుగుతు ందన్నారు. ఈ సందర్భంగా మంత్రిలకు దిన్నెమీదపల్లె గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరు గులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా ఒంటిమిట్ట శ్రీసీతారాముల కళ్యాణోత్సవం





**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానముల అనుబంధ ఆలయమైనకడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జ్యేష్ఠ మాసం పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదికపై సీతారాముల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి బంగారు ఆభరణాలు,వర్ణమైనపుష్పమాలతో అలంకరించారు. ముందుగా అర్చకులు విశ్వసేన పూజ,కలశప్రతిష్ట,కలశపూజ,వాసుదేవ పుణ్యా వచనం, కంకణ పూజ, కంకణ ధారణ, యజ్ఞోపవీతపూజ,యజ్ఞోపవీతధారణ, మధు పర్కం పట్టు వస్త్ర సమర్పణ, కన్యాదానం, మాంగల్య పూజ, మాంగల్య ధారణ, అక్షతరూపణ మాల మార్పిడి, వారణమయి మహా నివేదనం, కర్పూర హారతి కార్యక్రమాలను నిర్వ హించారు. ఒంటిమిట్ట సమీప ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని చూశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో టిటిడి అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# రైల్వేశాఖ ఆస్తులు పరిరక్షించండి

## – స్టేషన్ మాస్టర్‌కి వినతి పత్రం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఎన్ , డి, ఎ,గవర్నమెంట్ ఆధీనంలో ఉన్నటువంటి రైల్వే శాఖ ఆస్తులు ఎంతో విలువైనవి మరియు జనజీవనానికి ఉపకరణంగా, మనిషి యొక్క జీవన సరళిని మెరుగుపరిచే విధానాలతో రూపొందించబడ్డాయి. కానీ మన రైల్వే కోడూరు మండల పరిధిలో గల స్థానిక రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు అందుకు భిన్నంగా సాక్షాత్కరిస్తున్నాయి. అందుకు ఉదాహరణ ఫ్లోరింగ్ గ్రానైట్ బండలు, ప్రయాణికుల విశ్రాంతి కోసం ఏర్పాటుచేసిన బల్లలు,త్రాగునీరు కుళాయిలు మరుగుదొడ్లు, ఇలా ప్రయాణికుల సౌకర్యార్థమై ఏర్పాటు చేసిన మౌలిక వసతులు చాలా దుర్భరమైన పరిస్థితిని గోచరిస్తూ, అసాంఘిక శక్తులకు అడ్డాగా ఉన్నాయి. కావున ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి రైల్వే శాఖ పరిధిలోగల ఆస్తుల పరిరక్షణకు బాధ్యతగా వ్యవహరించవలసినదిగా స్టేషన్ మాస్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.పై విషయాలు పై అధికారులకు తెలియజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్,వెంకట్రామరాజు,వాకచర్ల సుబ్బారావు,తోట శ్రీనివాసులు, కాలపగారి రాము, కుప్పాలకిరణ్,సాయిఆచారి,వెంకట సుబ్బయ్య, మహేష్, సుమంత్, జ్ఞానేశ్వర్, బత్తల సుబ్రహ్మణ్యంమహిళానాయకురాలు కుప్పాల జ్యోతి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## పీలేరు తహశీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న యం. శివకుమార్



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండల తహశీల్దార్‌గా ఎం శివ కుమార్‌బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈయనఇదివరలో రైల్వే కోడూర్‌లో డిప్యూటీ తహశీల్దార్ పనిచేశారు. ప్రస్తుతం పీలేరు మండల పూర్తిస్థాయి అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే రైతులకు విద్యార్థులకు నాయకులకు వారు వారు పనుల కోసం వచ్చినప్పుడు వారం దరినీ సావధానంగా మాట్లాడి వినతి పత్రాలను స్వీకరించినాపరిధిలోఉన్నవాటిని పరిష్కరిస్తానని,పైఅధికారుల పనులు చేయాల్సిన ఎడల వాటిని పై అధికారులకు పంపుతానని ,జిల్లా అధికారి సూచనలను పాటిస్తానని, సచివాల సర్వేయర్లు వీఆర్వోలతో కలిసి మండలంలో ఎలాంటిభూ సమస్యలు లేకుండా తన వంతు కర్తవ్యాన్నినిర్వహిస్తాననిశివకుమార్ తెలిపారు.ఇక్కడపనిచేస్తున్నతహశీల్దార్ భీమేశ్వర రావునుకలెక్టర్‌కార్యాలయానికిబదిలీ చేశారు.

## బురదగా మారిన స్థానిక రంగసముద్రం రోడ్డు

– మరమ్మతులు చేయాలని ప్రజలకు వేడుకోలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని రంగసముద్రం రోడ్డులోని ప్రభుత్వ పశువులు ఆసుపత్రికి సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగాదెబ్బతింది.దీంతో ద్విచక్ర వాహనాలు మరియు ప్రజలు రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా పూర్తిగా గుంతలమయంగా మారింది.మరీ ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు బారిన పడే అవకాశం ఎక్కువ ఉంది.ప్రస్తుతం వర్షాకా లం ప్రారంభం కావడంతో రోడ్డు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని,ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయిస్తే బాగుంటుందన్నారు.లేకుంటే వరి పంటనాటేందుకు వీలుగా బురదమ యంగా మారిందని స్థానిక ప్రజలు తమ ఆవేదం వ్యక్తం చేశారు.ఆర్ అండ్ బీ అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు వేయాలని ప్రజలు తెలిపారు.

## పాఠశాలలకు సన్నబియ్యం సరఫరా చేసిన రాష్ట్ర ప్రభుత్వం

– మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్ వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు నేటి నుండి పునః ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా రేపటి నుండి సన్న బియ్యం అందజేయచున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలానే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంద న్నారు. మండలంలోని అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులకు రుచికరమైన భోజనం అందజేయడంలో భాగంగా సన్న బియ్యాన్ని పాఠశాలలకు చేరవేసుకున్నారన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని వారు పేర్కొన్నారు.



## అత్యంత వైభవంగా చిప్పిలి శ్రీ పాలేటి గంగమ్మ జాతర

– హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా – టిడిపి నాయకులు చెంద్రాయుడు,జెసీబి వేణులచే అపూర్వ స్వాగతం





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని పొన్నిటిపాలెం పంచాయతీ,చిప్పిలి నందు వెలసిన శ్రీ పాలేటి గంగమ్మ జాతర మంగళవారం రాత్రి,బుధవారం పగలు అత్యంత వైభవంగా జరిగింది.ఈ జాతరకు స్థానిక టిడిపి నాయకులు చెంద్రాయుడు,జెసీబి వేణుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హాజరయ్యారు.ఇందులో భాగంగా అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోర్కెలు తీర్చే కల్పవల్లి,వరాలిచ్చే తల్లిగా శ్రీ పాలేటి గంగమ్మ ప్రసిద్ధిగాంచారన్నారు.అంతేకాకుండా అమ్మవారి జాతరను బ్రహ్మాండంగా నిర్వహించారని కితాబునిచ్చారు.అమ్మవారి కృపాకటాక్షలతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండి ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలిశెట్టి వెంకట రమణ, సిద్ధప్ప, ఆనంద్, సిద్ధార్థ,పెద్దోడు,రజిని,దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చిప్పిలి శ్రీ పాలేటి గంగమ్మను దర్శించుకున్న నిస్సార్ అహమ్మద్

– ఘన స్వాగతం పలికిన మాజీ సైనికుడు మల్లికార్జున రెడ్డి





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మండలంలోని చిప్పిలి నందు వెలసిన గ్రామ దేవత శ్రీ పాలేటి గంగమ్మ తల్లి దర్శనం చేసుకోవడం ఎంతో సంతృప్తి కల్పించిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. బుధవారం శ్రీ పాలేటి గంగమ్మ జాతర మహొత్సవంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్దానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్సార్ అహమ్మదుకు ఘన స్వాగతం పలికారు.శ్రీ పాలేటి గంగమ్మ జాతరలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించి, అమ్మవారిని తీర్థప్రసాదాలుస్వీకరిం చారు.ఈ సందర్భంగా అమ్మవారి మహి మాన్వితాన్ని కొనియాడారు. అమ్మవారిసల్లనిఆశీస్సులతోప్రజలు ఆనందంగా జీవిం చాలని ఆకాంక్షిం చారు.ఇందులో భాగంగామాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు ఆయన హాజరయ్యారు.ఈ జాతరకు దండు శేఖర్‌రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, హర్షవర్షన్ రెడ్డి,జడ్పీటీసీ ఉదయ్ కుమార్, రమేష్, కౌన్సిలర్లు శివారెడ్డి, ఎస్.వి. రమణ, ఈశ్వర్ నాయక్,శివ, చంద్రశేఖర్,సర్పంచ్ శరత్ రెడ్డి, వేణుగోపాల్,అనంత మునిశేఖర్, పవన్ తేజ,చరణ్, రవితేజ నర్సింహులు, మహేష్ బాబు, నర్సింహులు, గ్రానైట్, మాధవ రెడ్డి,శారదా రెడ్డి,నాగమణి, వినుతా బాయి,శ్యామ లమ్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్,కార్పొరేట్ అధిక ఫీజుల దందా అరికట్టాలి

- టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్
- రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాలయాలు
- ప్రైవేట్ కార్పొరేట్ విద్యాలయాలు వద్దు
- ప్రభుత్వ పాఠశాలలే ముద్దు
- టిఎన్ఎస్ఎఫ్ వినూత్న కార్యక్రమం

**రాజంపేట,మేజర్ న్యూస్ :** ప్రైవేట్,కార్పొరేట్ సంస్థలు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని, అధిక ఫీజుల దోపిడిని తక్షణమే అరికట్టాలని విద్యాశాఖ అధికారులకు ఆయన కోరారు.బుధవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేలా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాలయాల తీరును ఆయన తప్పు పట్టారు. అదేవిధంగా ఒక్కో విద్యార్థికి కేవలం అడ్మిషన్ ఫీజు పేరుతో దాదాపు 2000 నుంచి 3000 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆయన విమర్శిం చారు. త్వరలోనే టిఎన్ఎస్ఎఫ్ఆధ్వర్యంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాలయాలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దుఅనితల్లిదండ్రులకు కూడా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని పోలి శివ కుమార్‌తెలియ జేశారు.లక్షలాది రూపాయల ప్రైవేట్, కార్పొరేట్ విద్యాలయాలు ఫీజుల రూపంలో ఆర్థిక దోపిడీ చేస్తున్న ఫలితాలలో మాత్రం ఫలితం శూన్యం అని,ప్రైవేట్, కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో రాణిస్తున్నా యన్నారు.తక్షణమే విద్యాశాఖ అధికారులుకూడాప్రైవేట్,కార్పొరేట్ విద్యాలయాలపైఅడ్మిషన్‌ఫీజులపేరుతోఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న విద్యాలయాలపై అడ్డుకట్ట వేయాలని పోలి శివకుమార్ కోరారు.



# బలిజపల్లెలో 15 లక్షల రూపాయల నిర్మాణ వ్యయంతో సిసి రోడ్డుకు శ్రీకారం

ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ



**చిన్నమండెం మేజర్‌న్యూస్** : చిన్నమండెం మండలంలోని బలిజపల్లెలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కాంట్రాక్టర్ రెడ్డయ్య ఆధ్వర్యంలో నాణ్యతతో, సమయ పాలనతోపూర్తికావడం విశేషం. ఈ రహదారి ద్వారా స్థానికుల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూ ప్రతి పల్లె అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. ప్రభుత్వం తరపున మౌలిక సదుపాయాలకల్పనపైప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జాతీయ నీటి అవార్డుకు కొత్తవారిపల్లె ప్రాజెక్టు ఎంపిక

– పంచాయతీలో పర్యటించిన కేంద్ర బృందం




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కొత్తవారిపల్లి ప్రాజెక్టు (2021-22)వ సంవత్సరంలో శాంక్షన్ అయింది.ప్రాజెక్ట్ పరిధిలోని దుబ్బిగానిపల్లి (గ్రావ ుపంచాయితీని) 6వ జాతీయ నీటి అవార్డు ఎంపిక కొరకు మన జిల్లాలో ప్రాథమికంగా దుబ్బిగానిపల్లి గ్రామ పంచాయతి మరియు నీటి నిలువ,నీటి సంరక్షణకు సంబంధించి ఎన్నిక చేయడం జరిగింది.ఇందుకుగాను ఈ గ్రామంలో జరిగిన నీటి సంరక్షణకు సంబంధించి జరిగిన పనులను పరిశీలించడానికి బుధవారం కేంద్ర బృందం సందర్శించింది.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు ఎస్.కే.ఎం.డి తాజ్ బాషా (సైంటిస్ట్),సిడబ్ల్యుసి ఏఈ సత్యమూర్తి,జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి వెంకటరత్నం,వాటర్ షెడ్ ఏపిడి లక్ష్మీనరసయ్య,సర్పంచ్ బుడ్డయ్య,ఉపసర్పంచ్ సుధాకర్,దుబ్బిగానిపల్లి పంచాయతీ టిడిపి ఇన్చార్జ్ రాజగోపాల్,ప్రాజెక్టు ఆఫీసర్ ఖాజా మొయినుద్దీన్,జేఈ ప్రత్యూష,టెక్నికల్ ఆఫీసర్ మల్లికార్జున,జె అండ్ సిబి టెక్నికల్ ఆఫీసర్ కార్యమణి తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ని స్థాపింగ్ చేసిన రాజకీయ నాయకులు




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారు,రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి , రాజంపేట ఎమ్మెల్యే శ్రీ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి కరోనా టైమ్‌లో రాజంపేటలో ఆగిపోయిన ట్రైన్లు అన్నింటిని రాజంపేట రైల్వేస్టేషన్‌లో ఆపేలా వైసిపి ఎంపీలకు తెలియచేసారు. ఇద్దరు నాయకులు న్యూడిల్లీలో కేంద్రం రైల్వే నాయకులతొ పోరాడి ట్రైన్ లను సంకల్పంతో నేడు బుధవారం అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అసెంబ్లీ స్థానమైన రాజంపేట లో ఉదయం 6:30 నిమిషాలకు తిరుపతి నుండి న్యూడిల్లీ కీ వెళ్లే సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ ని స్థాపింగ్ చేశారు. ఈ ట్రైన్ రెండు రోజులకు ఒక్కసారి తిరుపతి నుండి న్యూడిల్లీకీ వెళ్తుంది, ప్రజలు ఢిల్లీ వరకు భద్రతగా ప్రయాణం చేయవచ్చు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, టౌన్ వైసిపి పార్టీ అద్యక్షులు కృష్ణారావు గారు, వైసిపి పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు, రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ సనిశెట్టి నవీన్ కుమార్, సీనియర్ వైసిపి నాయకుడు రెడ్డిమాసి రమేష్ నాయుడు, వైసిపి సీనియర్ బిసి నాయకులు వడ్డే రమణ , డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గోపి, మైనారిటీ సీనియర్ నాయకులు జావిద్ ,మసూద్, రాష్ట్ర వైఎస్ఆర్సీపీ న్యాయ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుకడప జిల్లా రైల్వే రాజంపేట పోలీసులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల షెడ్యూల్ విడుదల చేసిన హెల్పింగ్ మైండ్స్

– రక్తదాన శిబిరాలు,ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలకు శ్రీకారం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలతోపాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూ బక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు. జూన్ 12న మదనపల్లిలో సాల్ట్ ఆర్ట్,జూన్ 13న మదనపల్లి బెంగళూరు బస్టాండులో రక్తదాన శిబిరంతో పాటుఉచితరక్తవర్గీకరణ,జూన్14న గుర్రం కొండలో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత రక్త వర్గీకరణ,జూన్ 15న ములకల చెరువులో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు షెడ్యూల్ నేడు విడుదల చేశారు. రక్తనిధికేంద్రాల్లోరక్తం కొరత లేకుండాఆరోగ్యవంతులైనయువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరుతమతమబ్లడ్‌గ్రూప్స్ కూడా తెలుసుకొనిఉండటంవల్లఅత్యవసరసమయంలో రక్తదానంచేయ డానికి వీలుగా ఉంటుందని గత 12ఏళ్లనుండివేలాదిమందిచేరక్తదానం చే పించినటువంటిహెల్పింగ్ మైండ్స్ సంస్థ2025 సంవత్సరంగోల్డెన్‌అర్ప్బథీంతోపలుసేవాకార్యక్రమాలుచేపట్టబోతున్నట్లుహెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడుఅబూబక్కర్‌సిద్దిక్ పేర్కొన్నారు.




# ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

– 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్‌కు బీవైఎస్ వినతి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మార్కెట్ కార్యాలయం నందు బహుజన యువసేన బివైఎస్ ఆధ్వర్యంలో మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు నియమ నిబంధనలకు విరుద్ధంగా,ఏపీఐఐసి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆఫ్ 20 ప్రిన్సిపాల్స్ ఇంప్లిమెంటేషన్ కమిటీ లంక దినకర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ మాట్లాడుతూ మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు పరిశ్రమల కోసం స్థలాలు తీసుకొని,ఇతర వ్యాపారాల కోసం భవనాలు నిర్మిస్తూ వ్యాపారాలు నిర్వహిసున్నారని,అలాగే మరికొంతమంది యాజమాన్యాలు ఏపీఐఐసీ నిబంధనలకు విరుద్ధంగా స్టెల్లార్లు,మూడు, నాలుగు అంతస్తుల భవనాలను ఎలాంటి అనుమతులు ,ప్లానింగులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నారని, అంత పెద్ద భవనాలు నిర్మిస్తున్న సంబంధిత అధికారులు అసలు పట్టించుకోవడం లేదని, చాలాసార్లు సంబంధిత అధికారులకు జోనల్ మేనేజరుకు ఫిర్యాదు చేసిన ఏమాత్రం చర్యలు తీసుకోలేదని,చర్యలు తీసుకోకపోవడమే కాకుండా అవినీతికి అధికార ప్రలోభాలకులోనైయాజమాన్యాలతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారని,కావున అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ చర్యలు తీసుకోకపోవడంతో లంక దినకర్ కు ఫిర్యాదు చేశామన్నారు. ఆయన వెంటనే స్పందించి అక్కడే ఉన్న సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కి తక్షణమే ఇండస్ట్రియల్ ఎస్టేట్ ను సందర్శించి అక్రమంగా నిర్మిస్తున్న భవనాలు, భవన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేయడం జరిగిందని పునీత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరికృష్ణ, శ్రీనివాసులు వినయ్, సాయి,బ్రహ్మ,శశి,శ్రీనాథ్ పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజలు..అభిషేక పూజలు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామం మర్రి చెట్టు వద్ద నిర్వహిస్తున్న తిరునాళ్ళ ఉత్సవాలలో భాగంగా వీరాంజనేయ స్వామికి భక్తి శ్రద్ధలతో బుధవారం ఆంజనేయ స్వామికి ఆకు పూజలు,అభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో చేయించారు. వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఆంజనేయ స్వామి, చంద్ర మౌళిశ్వర స్వామి, ఏపురమ్మ లకు పూజలు అర్చనలు చేయించుకుని తీర్థ ప్రసాదాలు పొందారు. మంగళవారం రాత్రి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హంసప్రభ వాహనంపై ఆశీనులు చేసి మేల తాళాలు డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఊరేగింపు గ్రామ అంగరంగ వైభవంగా నిర్వహించారు మొక్కుబడిలో భాగంగా బుధవారం మధ్యాహ్నం కోనేటి వెంకటరమణ భార్య లక్ష్మమ్మ కుమార్తెశ్రీదేవికుటుంబ సభ్యులచే ఆలయం వద్ద అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఆలయంఎదుటరాత్రిలంక దహనం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిం చారు దీంతో చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# మాజీ సర్పంచ్ మృతికి పలువురు సంతాపం



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి పంచాయతీ అప్పయ్య గారి పల్లెకు చెందిన మాజీ సర్పంచ్ గురిగింజ కుంట వెంకటరమణ నాయుడు మంగళవారం రాత్రి మృతి చెందారు ఆయన మృతికి పలువురు సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి పాలయకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు తండ్రి వెంకటరమ నాయుడు మృతి పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ మంచి వ్యక్తిని కోల్పోయిందని పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులుకార్యకర్తలు పాలయకిరి కుల సంఘాల నాయకులు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఆయన అంత్యక్రియలు వారి స్వగ్రామం అప్పయ్య గారి పల్లెలో నిర్వహించారు.

# పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచాలి



మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలి - నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహ రించాలని ఆదేశించారు. మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహ రించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేధిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై యువతను, ప్రజలను చైతన్య వంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోనికాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్క రించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి, రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## రాజంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో రీ సర్వే. కమీషనర్ జి. శ్రీనివాసులు



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న రీ సర్వే కొలతలు వల్ల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలందరూ అపోహలువీడిసర్వేకొలతలకు సహకరించాలని రాజంపేట మునిసిపల్ కమీషనరు జి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేసారు.బుధవారం ఆయన తన మునిసిపల్ చాంబర్లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు రాజంపేట పట్టణంలో వున్న 11473 ఇండ్ల అసెస్మెంట్ల రీ సర్వే చేపడుతు న్నామన్నారు. మునిసిపల్ కార్యాలయములో ఆన్లైన్లో ఉన్న రికార్డుల ప్రకారం ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో వున్న ఇంటి రికార్డుల కొలతలు సమానంగా ఉన్నాయా, లేదా అనే తెలుసుకొని వ్యత్యాసం ఉన్న ఇంటి కొలతలు మాత్రమే సర్వే చేస్తున్నామన్నారు. ప్రస్తుతం మునిసిపల్ పరిధి లో వున్న రికార్డుల ప్రకారం క్షేత్రస్థాయిలో వున్న రికార్డులు చాలా వ్యత్యాసం ఉన్నాయన్నారు. అందుకే ఈ సర్వే కొలతలు చేపట్టినట్టు ఆయన తెలియజేసారు. కొలతల వల్ల ప్రజలకు ఎలాంటి పన్నులు కూడా పెరగవు అన్నారు. రికార్డులు సరి చేసుకోవడానికి, ఈ రీసర్వేను రాష్ట్రం. ప్రభుత్వం చేపట్టిందని ఆయన ఈ సందర్భముగా తెలియజేసారు.

## జగన్ 2.0లో నాయకులు,కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత

– మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమద్ స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జగన్ 2.0లో నాయకులు,కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమద్ స్పష్టం చేశారు.బుధవారం వైకాపా నాయకులు,కార్యకర్తల సమక్షంలో యువ నాయకుడు పవన్ తేజ 15వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిస్సార్ అహ్మద్ హాజరు కాగా నాయకులు, కార్య కర్తలు అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పవన్ తేజ దంపతులను గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ పవన్ తేజ వైకాపా అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్నారన్నారు.పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.వైఎస్ఆర్ సీపీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా జగన్ 2.0 సాగుతుందని వెల్లడిం చారు.అనంతరం పవన్ తేజ మాట్లాడుతూ తన వివాహ వార్షికోత్సవానికి విచ్చేసిన నిస్సార్ అహ్మద్ మరియు వైకాపా నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు.ఈ కార్యక్రమంలో దండు శేఖర్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, హర్షవర్షన్ రెడ్డి,జడ్పీటీసీ ఉదయ్ కుమార్, రమేష్,కౌన్సిలర్లు శివారెడ్డి, ఎస్.వి. రమణ,ఈశ్వర్ నాయక్, శివ,చంద్ర శేఖర్, సర్పంచ్ శరత్ రెడ్డి,వేణుగోపాల్,అనంత మునిశేఖర్,పవన్ తేజ,చరణ్, రవితేజ, నర్సింహులు,మహేష్ బాబు, నర్సింహులు ,గ్రానైట్,మాధవ రెడ్డి,శారదా రెడ్డి,నాగమణి,వినుతా బాయి,శ్యామలమ్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి

– ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జ్యేష్ఠ మాస శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకునే ఏరువాక పౌర్ణమి పండుగ రైతు జీవితానికి ప్రత్యేకంగా నిలుస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పశు సంపదే దైవత్వం పనిని పూజించడమే సంస్కృతి ఎద్దులు, నాగలిని పూజించి, తొలిసారిగా దుక్కి దున్నే పవిత్ర దినమే ఏరువాక పౌర్ణమి అని చెప్పారు.రోహిణి కార్తె ముగిసి, మృగశిర కార్తె వస్తే రైతన్నల్లో కొత్త ఆశలు చిగురిస్తాయని, వర్ష ఋతువు ఆరంభానికి సూచికగా ఈ పండుగను జరుపుకుంటార న్నారు. ఏరువాక పౌర్ణమి కేవలం వ్యవసాయ ప్రారంభమే కాదు, ప్రకృతి పట్ల రైతుల ఆరాధనకు నిదర్శనమన్నారు.యూరప్ దేశాల్లోనూ 'మే పాన్'అనేపేరుతో పంటల ప్రారంభ వేడుకలు జరుపుకోవడంమన సంస్కృతికి అంతర్జాతీయ గుర్తింపు చాటుతుందని పేర్కొన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసిందని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు పక్షపాతిగా ఖ్యాతి గడించారని ఆయన గుర్తు చేశారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలుబాగా పండాల న్నారు. దేశంసుభిక్షంగా ఉండా లని,రైతుల జీవితాల లోఆనందంవెల్లివిరియాలని శ్రీకా ంత్ రెడ్డి ఆకాంక్షిం చారు.ఈ సందర్భంగా రైతన్నలకు, ప్రజలకు ఆయన హృదయ పూర్వకంగా ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



## కలకడ మండల తహశీల్దార్‌గా మహేశ్వరి బాయ్



**కలకడ,మేజర్న్యూస్ :** కలికిరిలో విధులు నిర్వహిస్తు ఉన్న మహేశ్వరి బాయ్ కలెక్టర్ ఆదేశాలు మేరకు కలకడ మండల తాసిల్దారుగా బాధ్యత స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్నటువంటి ఫణి కుమార్ కలెక్టరేట్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై ఉన్నత స్థాయి అధికారులఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు రెవెన్యూ సమస్యలు పరిష్కరించబడతాయని ఆమె తెలిపారు. ప్రభుత్వభూములు,చెరువులు,కాలువలు ఆక్రమించరాదనిఅలాంటిఆక్రమణదారులపైచర్యలు తప్పవని అలాంటి రెవెన్యూ సమస్యల పైన రైతులు గాని ఇతర పట్టాదారులు గాని రెవెన్యూ సమస్యలు ఏమున్నా కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

## విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**

# అన్నమయ్య జిల్లా ఏడాది పాలనలో ఎనలేని అభివృద్ధి



- జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు – రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- అన్నమయ్య డ్యాం పునర్ నిర్మించడం జరుగుతుంది – రైతాంగం అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలోనే అన్నమయ్య జిల్లాలో ఊహించని విధంగా ఎనలేని అభివృద్ధి జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన శుభ సందర్భంగా బుధవారం రాయచోటి కలెక్టరేట్లో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తో కలిసి జిల్లావ్యాప్తంగా 143.81 కోట్లతో పూర్తయిన 1377 పనుల ప్రారంభోత్సవం. మరియు 81.53 కోట్లతో 255 నూతన పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎవరు కనివిని ఎరుగని రీతిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆయన 24 గంటలు పని చేస్తూ ఆయనతోపాటు మంత్రులు ఎమ్మెల్యేలతో కూడా పని చేయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేయాలంటే అప్పటి పాలకులు ఎన్నో ఇబ్బందులు పడే వారిని కేవలం కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ప్రతి గ్రామంలో 15 లక్షల పైచిలుకు నిధులు ఖర్చు చేసి సిమెంటు రోడ్డు వేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన ప్రతి చోట్ల ఆర్ అండ్ బి రోడ్లు వేసి రహదారుల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగా దీపం-2 పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేద మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.పెన్షన్లకు సంబంధించి ఎప్పుడూ లేనివిధంగా అర్హులందరికీ పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఒకటవ తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందే శనివారం రోజు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో ఇసుకకు సంబంధించి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జల్ జీవన్ పథకం ద్వారా 1800 కోట్ల రూపాయలతో రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి కుళాయి కనెక్షన్ ఇప్పించి మంచినీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ పనులు పూర్తి చేసేందుకు ఒకటి రెండు నెలలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోవడం జరిగిందని ఈ ప్రాజెక్టును పునర్నిర్మాణం చేసి రాజంపేట నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.చిత్తూరు అన్నమయ్య కడప జిల్లాలోని ప్రజలు చాలామంది మామిడి పంటపై ఆధారపడి జీవిస్తున్నారని వీరందరికీ మామిడి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో జిల్లాలోని అధికారులు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలోని ఆదర్శ జిల్లాగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్




చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి ప్రాంతంలో ఎక్కువ మంది మామిడి పంటలపై ఆధారపడి జీవిస్తున్నారని వీరందరికీ మామిడి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో జిల్లావ్యాప్తంగా 143.81 కోట్లతో పూర్తయిన 1377 పనుల ప్రారంభోత్సవం. మరియు 81.53 కోట్లతో 255 నూతన పనులకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ వాసుదేవరెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ ప్రసన్నకుమార్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు వర్కుషాప్ శిక్షణ కార్యక్రమం

- హాజరైన ఏపి అధ్యక్షులు నారాయణ మూర్తి,ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ (ఐస్ కాన్) ట్రైనింగ్ వర్కుషాప్ ముంబయిలోని నెరుల్ నందు జాతీయ స్థాయి అధ్యక్షులు టిపిఆర్ ఉన్ని,సెక్రటరీ జనరల్ శ్రీహరి షిదాయిల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహం చబడింది.ఎపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ,సెక్రటరీ జనరల్ రామచంద్రరావు,కరుణాకర్ తదితరులు శిక్షణకు హాజరయ్యారు.ఈ శిక్షణా కార్యక్రమంలో చాప్ కి,ఉన్ని ,శ్రీహరి, రెయినా,చంద్రశేఖర్ ఠాకుర్,వినయ్ ఠాకుర్ లు నిర్వహించారు.9వ తేది జరిగిన సెంట్రల్ కౌన్సిల్ సమావేశానికి,10వ తేది ఒకరోజ జరిగిన వర్కుషాప్ శిక్షణలతో ముని గోపాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్నారు.జాతీయ అధ్యక్షుడు టీపీఆర్ ఉన్ని ప్రసంశా పత్రము అందచేశారు.అనంతరం జాతీయ స్థాయిలలో ప్రధాన మంత్రి మోదికీ రైల్వే రాయతి పునరుద్ధరించాలని పోస్ట్ కార్డు ద్వార వినతి పత్రము (కార్డు మూవ్మెంట్) అన్ని రాష్ట్రల సీనియర్ సిటిజన్స్ అందజేయాలని తెలియజేశారు.అన్నమయ్య జిల్లా మదనపల్లి నుండి ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డుల ద్వారా రైల్వే రాయితి పున రుద్ధ రించాలని కార్డు మూవ్మెంట్ ప్రారం భించారని పేర్కొన్నారు.జాతీయ స్థాయి ఎన్నికలకు



సిద్ధమవుతున్నారు.ఎపి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి ,ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ,కరుణాకర్,గణేష్ లు ముంబయిలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.సీనియర్ సిటిజన్స్ ముంబాయ్లో గేటెవే అఫ్ ఇండియా,అరేబియా సముద్రము,లక్ష్మీదేవి దేవాలయము ట టర్నల్ (అండర్ గ్రౌండ్) ప్రయాణించారు.అలాగె జాతీయ స్థాయి సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమార్ ను కలసిన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ మండల అధ్యక్షులు రూపేష్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** తిరుపతి ఎయిర్పోర్ట్లోబండిసంజయ్కుమార్ (కేంద్రం ప్రభుత్వ హెూం వ్యవహారల సహాయ మంత్రి )మరియు ఆంధ్రప్రదేశ్ 20 సూత్రల అమలు చైర్మన్ లంకా దినకర్ ఈరోజు తిరుపతి, మదనపల్లి లో జరుగు కేంద్ర ప్రభుత్వం 11 సం " పూర్తి చేసుకున్న సందర్భంగా మేధావుల సదాస్సు కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా వచ్చిన సందర్భంగా వారిని ఎయిర్పోర్టులోకలసిఆహ్వానిస్తున్న అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ,సీనియర్ నాయకులు చంద్ర మౌళి , ఓబుళవారిపల్లి మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి, మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.